
మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్‌లో బారులు తీరిన మహిళా ఓటర్లు


మొయినాబాద్: పెద్దమంగళారంలో ఓటు వేసేందుకు క్యూ కట్టిన మహిళలు


షాద్‌నగర్: ఎలికట్టలో ఓటు వేసేందుకు క్యూలో నిలబడిన ఓటర్లు

ఓటెత్తారు..

లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ అన్ని మండలాల్లో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. చెదురు మదురు ఘటనలు, అక్కడక్కడా ఈవీఎంలు మొరాయించడం మినహా ఏమి జరగలేదు. ఎండ తీవ్రతకు బయపడి ఉదయం 6.30గంటలకే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు వచ్చారు. ఉదయం 11గంటలలోపు చాలా మంది ఓటర్లు క్యూలైన్‌లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా ఆయా పార్టీల అభ్యర్థులు, అధికారులు, నాయకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వారి స్వగ్రామాల్లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. పలుచోట్ల ఈవీఎంలు మొరాయిచడంతో పోలింగ్ అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఓట్లు వేసేందుకు వచ్చినవారు కొందరు పోలింగ్ కేంద్రం నుంచి వెనుదిరిగారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 77.42శాతం పోలింగ్ నమోదైనట్లు ఆర్డీఓ వెంకట మాధవరావు తెలిపారు.


చేవెళ్ల: కౌకుంట్లలో ఓటు వేసిన ఎమ్మెల్యే సబితారెడ్డి, కుటుంబసభ్యులు


చేవెళ్లలో ఓ పోలింగ్‌బూత్ వద్ద క్యూలైన్‌లో నిలబడిన ఓటర్లు


షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీసీపీ నారాయణరెడ్డి


మొయినాబాద్: ఓటు వేసిన చిలుకూరు బాలాజీ దేవాలయం చైర్మన్ సౌందరరాజన్, రంగరాజన్


షాద్‌నగర్: ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి


చేవెళ్ల: చించల్‌పేటలో ఓటు వేసిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, కుటుంబసభ్యులు


కొందుర్గులో..


షాబాద్: పోతుగల్‌లో బారులు తీరిన ఓటర్లు


చేవెళ్ల: ధర్మసాగర్‌లో క్యూలైన్‌లో నిలబడిన ఓటర్లు


చేవెళ్ల: మాసానిగూడలో ఓటుహక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్ దంపతులు


కొత్తూరు: ఓటుహక్కు వినియోగించుకున్న 90 ఏళ్ల వృద్ధురాలు


మొయినాబాద్: పెద్దమంగళారంలో దివ్యాంగుడిని వీల్‌చైర్‌పై తీసుకెళ్తున్న సిబ్బంది


మొయినాబాద్: పెద్దమంగళారంలో ఓటు వేసిన వైఎస్సార్‌సీపీ నేత కొండా రాఘవరెడ్డి


కొత్తూరు: ఓటుహక్కు వినియోగించుకున్న ఎంపీపీ దంపతులు



మొయినాబాద్‌రూరల్: ఎత్మార్‌పల్లిలో ఓటు వేసిన యువకులు


చేవెళ్ల: పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్ రాజేందర్‌కుమార్ కటారియా


మొయినాబాద్: రెడ్డిపల్లిలో ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు


షాబాద్: కుమ్మరిగూడలో ఓటు వేసిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్


కొందుర్గులో వృద్ధుడిని పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్తున్న సిబ్బంది


నందిగామ: వీర్లపల్లిలో ఓటు వేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


షాద్‌నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాబయ్య


కొందుర్గు: శ్రీరంగాపూర్‌లో ఓటుహక్కు వినియోగించుకున్న గ్రామస్తులు

క్లుప్తంగా

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


నిర్దవెల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కేశంపేట: దేశంలో సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించేందుకు సోమవారం ఆయన మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట, బైర్కాన్‌పల్లి, మంగళిగూడ, కొత్తపేట, కేశంపేట, బోధునంపల్లి, లేమామిడి, నిర్దవెల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్దవెల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ సరళిని పరిశీలిస్తే రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు అర్థమవుతోందన్నారు. ఆర్థిక నేరగాళ్లను బీజేపీ పోషిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య ముసుగులో నిధులను కొల్లగొట్టి 28 మంది విదేశాలకు పారిపోయారన్నారు. దేశంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సురేశ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, ఇబ్రహీం, మక్బూల్, అమేర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్కెపల్లిలో మొరాయించిన ఈవీఎం

భైఠాయించిన ఓటర్లు

మొయినాబాద్‌రూరల్: ఎన్కెపల్లి గ్రామంలో 142 పోలింగ్ బూత్‌లో ఉదయం నుంచే ఈవీఎం మొరాయిస్తూ నడిచింది. ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి ఓటు వేయడానికి కుటుంబ సభ్యులతో రాగా 15 నిమిషాల పాటు 142వ బూత్‌లో ఉన్న ఈవీఎం అధికారులను సతాయించింది. ఆ తరువాత అధికారులు ఈవీఎం సరిచేయగా యథావిధిగా కొనసాగింది. ఎంపీ రంజిత్‌రెడ్డి ఓటు వేసిన ఈవీఎం మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు దాదాపు గంటన్నర సేపు నిలిచిపోయింది. దీంతో ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు అధిక సంఖ్యలో గుమిగూడడంతో అక్కడ కొంతసేపు గొడవ మొదలైంది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్నికల సిబ్బంది పోలింగ్ బూత్‌కు చేరుకొని పోలీసులు ఓటర్లను సముదాయించారు. అధికారులు వేరే ఈవీఎంను ఏర్పాటు చేసి ఓటు వేయించారు. మొరాయించిన ఈవీఎంలో 525 ఓట్లు పోలైనట్లు


ఓటర్లకు నచ్చజెబుతున్న సీఐ పవన్‌కుమార్‌రెడ్డి, ఎన్నికల సిబ్బంది

అక్కడ ఉన్న ఏజెంట్లతో పాటు నాయకులకు తెలిపారు. దీనిని యథావిధిగా సీల్ చేసి పంపుతామని సూచించారు. దీంతో గంటన్నర నిలిచిపోయిన ఓటరు ప్రక్రియ కొనసాగింది.

బాధిత కుటుంబానికి చేయూత


బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

కడ్తాల్: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన సుదర్శన్ ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం 1998–99 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్‌లో ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా, అనిల్, నరేందర్, రఘునాథ్, సుజాత, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని పోలింగ్ శాతం తగ్గడంతో తనకెంత మెజార్టీ వస్తుందో ఇప్పుడే చెప్పలేనని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో జైలులో ఉన్న కుతూరు కవితను విడుదల చేయించేందుకు బీఆర్ఎస్‌ను బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టినటుల్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేయమని బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. వందరోజుల్లోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనమైపోయిందన్నారు. తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి విజయం సాధిస్తారని ఎమ్మెల్యే దీమా వ్యక్తం చేశారు.